అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇస్తూనే ఉంటాం
2లో
बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda

RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : పృథ్వీరాజ్. జి
9581442622
SAMA SAMAJAM TELUGU DAILY
మంగళ వారం
21-02-2023
సంపుటి - 08,
సంచిక-258
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# సాయన్నకు పలువురు నివాళి

## నివాళి అర్పించిన సిఎం కెసిఆర్

కుటుంబ సభ్యులకు పరామర్శలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** కంటోన్మెంట్ ఎంఎల్‌ఎ సాయన్న (72)కు పలువురు నివాళి అర్పించారు. ఉదయం ఆయన నివాసానికి వెళ్లిన పలువురు నివాళి అర్పించారు. సాయన్న సేవలను తలచుకున్నారు. అనారోగ్యంతో కన్నుమూసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న పార్థివదేహానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయన్న మరణ వార్త అందరినీ కలచి వేసింద 3లో

# ప్రతి ఒక్కరికీ ఆధార్ తప్పనిసరి

## తప్పనిసరి కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** ప్రతీ ఒక్క పథకానికి ఇదే ఆధారం. ఈ కార్డు లేనిదే ఏ సంక్షేమ పథకాలు దరి చేరే విధంగా ఉండవు. భారత్ లో ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ను కేంద్రం తప్పనిసరి చేసింది. దీనిలో భాగంగానే యూఐడీఏఐ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆధార్ కేంద్రాల ద్వారా సేవలను అందుబాటులో ఉంచింది. అయితే తాజాగా పిల్లలకు సంబంధించి కొన్ని ముఖ్యమైన నిబంధనలను యూఐడీఏఐ తీసుకొచ్చింది. పిల్లల ఆధార్ కార్డుల జారీకి వారి తల్లిదండ్రుల ఆధార్ నంబర్లు దరఖాస్తు ఫారంలో తప్పనిసరి చేస్తూ ఆధార్ కార్డుల జారీ సంస్థ యూఐడీఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రుల ఇద్దరి ఆధార్ నంబర్ల నమోదుతో పాటు ఆ ఇద్దరిలో ఎవరో ఒకరు తమ ఆధార్ బయోమెట్రిక్‌తో కూడిన ఆమోదం తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ యూఐడీఏఐ విభాగపు డిప్యూ టీ డైరెక్టర్ ప్రభాకరన్ ఆదేశాలు జారీ చేశారు. 5 ఏళ్లలోపు ఆధార్ తీసుకునేందుకు వారి వివరాలను ప్రత్యేక దరఖాస్తు ఫారమ్ తో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 5 నుంచి 18 ఏళ్ల మధ్య ఉండేవారికి వేరే దరఖాస్తు ఫారం ఉంటుందని యూఐడీఏఐ పేర్కొంది. దానికి సంబంధించిన మరో కొత్త దరఖాస్తు నమూనా ఫారంను యూఐడీఏఐ రిలీజ్ చేసింది. ఇక దీంతో పాటు.. 18 ఏళ్లకు పైగా ఉన్న వ్యక్తులకు మరో ఫారమ్ లో దరఖాస్తు ఫారం తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ రకంగా మొత్తం మూడు రకాల దరఖాస్తు ఫారాల నమూనాలను యూఐడీఏఐ రిలీజ్ చేసింది. వీటి ద్వారా మాత్రమే ఆధార్ కార్డులు పొందాలని ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 15 నుంచి వీటిని అందుబాటులో ఉంచారు. దరఖాస్తు ఫారాలను అన్ని భాషల్లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు యూఐడీఏఐ ఇక నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు ఆధార్ తీసుకోవాలన్నా.. లేక వాళ్ల ఆధార్ లో ఏమైనా తప్పులను కరెక్షన్ చేయాలన్నా.. తప్పనిసరిగా తల్లిదండ్రుల ఆధార్ నంబర్లు ఉండాల్సిందే.

# కార్పెట్‌పై నడుస్తూ పడిపోయిన తమిళిసై

అప్రమత్తం అయి లేపిన అంగరక్షకులు

ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



3లో

**చెన్నై, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై కిందపడ్డారు. తమిళనాడులో జరిగిన హైబ్రిడ్ రాకెట్ లాంచ్ ఈవెంట్‌కు హాజరైన తమిళి సై.. కార్పెట్ పై నడుస్తున్న సమయంలో ఒక్కసారిగా కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది గవర్నర్‌ను పైకి లేపారు. ఈ ఘటనలో ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు.

# మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు

## తెలంగాణ విద్యాశాఖ నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు. ఒంటిపూట బడి సమయాల్లో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని విద్యాశాఖ ఆదేశించింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి. మిగిలిన తరగతులకు ఏప్రిల్ 12 నుంచి జరుగుతాయి. ఏప్రిల్ 23 నుంచి జూన్ 11వ తేదీ వరకు పాఠశాలలకు ఈ ఏడాది వేసవి సెలవులను ఇవ్వనున్నారు.

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే

- రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసారు
- బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ఇంతవరకు డీపీఆర్ ఇవ్వలేదు
- కేంద్రం ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలు
- నిరూపించేందుకు నేను సిద్ధం.. బహిరంగ చర్చకు సిద్ధమా?
- డేట్-టైమ్ ఫిక్స్ చెయ్.. నేను రెడీ!
- కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. డేట్-టైమ్ ఫిక్స్ చెయ్, నేను రెడీ అంటూ ఛాలెంజ్ చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని గ్రామంలో జైలు నుండి విడుదలైన కమలాపూర్ కార్యకర్తలను పరామర్శించిన బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ పై మండిపడ్డారు. మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ఇంతవరకు డీపీఆర్ ఇవ్వని మాట నిజం కాదా? అంటూ ప్రశ్నల వర్షం 2లో

# బిఆర్ఎస్ పార్టీలో ఎలా చేరాలి

## మహారాష్ట్ర అభిమాని కవితకు ట్వీట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** బీఆర్ఎస్ పార్టీలో ఎలా చేరాలంటూ మహారాష్ట్రకు చెందిన సాగర్ ఎమ్మెల్సీ కవితను ట్విట్టర్ ద్వారా వివరాలు అడిగారు. అభిమాని చేసిన ట్వీట్ కు ఆమె స్పందిస్తూ దేశవ్యాప్తంగా జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభలు, కార్యక్రమాల్లో పాల్గొని సీఎం కేసీఆర్ కి మద్దతివ్వాలని సూచించారు. తెలంగాణ మాదిరిగా దేశంలో 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' ఏర్పడాలంటే కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరముందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజానీకం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ విధానాలకు ఆకర్షితులవుతున్నారడానికి సాగర్ నిదర్శనం అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నాందేడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ మహారాష్ట్ర ప్రజానీకంపై గణనీయమైన ప్రభావం చూపిందని చెప్పుకొచ్చారు.

# కన్నడ సినీ దర్శకుడు ఎస్‌కే భగవాన్ కన్నుమూత

## సంతాపం తెలిపిన సిఎం బొమ్మై తదితరులు



**బెంగళూరు, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** కన్నడ సినీ దర్శకుడు ఎస్‌కే భగవాన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన సోమవారం ఉదయం 6 గంటలకు జయదేవ ఆసుపత్రిలో కన్నుమూశారు. భగవాన్ మృతి పట్ల కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై సంతాపం తెలిపారు. భగవాన్ మరణవార్త విని చాలా బాధపడ్డానన్నారు. ఆయన కుటుంబానికి ఈ బాధను భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని బొమ్మై ట్వీట్ చేశారు. జూలై 5, 1993లో జన్మించిన భగవాన్.. 'సంధ్యారాగ' సినిమాతో దర్శకుడిగా మారారు. తన స్నేహితుడు దొరై రాజ్‌తో కలిసి 55 చిత్రాలకు దర్శకత్వం వహించారు. 3లో

# సిజేరియన్ డెలివరీలు సరికాదు

## మరోమారు హెచ్చరించిన మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** సిజేరియన్ డెలిరీలపై మంత్రి హరీష్ రావు మరోమారు అసహనం వ్యక్తం చేశారు. కొంతమంది వైద్యులు కావాలనే ముందే డెలివరీలు చేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హరీష్ రావు హెచ్చారించారు. హైదరాబాద్ లోని పెట్లబురుజు హాస్పిటల్ లో ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్, ఎర్లీ డిటెక్షన్ అండ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు.. తెలంగాణ వచ్చిన తరువాత బెడ్స్ పెరుగుదల, స్టాఫ్ పెంచడం, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్... ఇలా ఎన్నో పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. దాని వల్ల మంచి ఫలితాలొస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం మదర్ మోర్టాలిటి రేటులో 3వ స్థానం లో ఉన్నామని, భారత సరాసరి కంటే బాగున్నామని, కానీ ఫస్ట్ ప్లేస్ కి రావాలని ఆకాంక్షించారు. రిస్క్ ఉన్న తల్లిని డెలివరీ డేట్ కి ముందు గానే హాస్పిటల్ లో జాయిన్ చెయ్యమని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు మంత్రి సూచించారు. హాస్పిటల్ లో ఇన్ఫెక్షన్ కమిటీలు ఏర్పాటు చేశామన్న ఆయన... 3లో

# సుప్రీంకు చేరిన శివసేన పంచాయితీ

## గుర్తును షిండేకు కేటాయించడంపై ఉద్ధవ్ సవాల్



3లో

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** మహారాష్ట్రలోని శివసేన పార్టీ పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరింది. విల్లు, బాణం గుర్తును ఏక్ నాథ్ షిండే కు ఈసీ కేటాయించడాన్ని సవాలు చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్

# ముగిసిన తారకరత్న అంత్యక్రియలు

## చితికి నిప్పంటించిన తండ్రి మోహనకృష్ణ● కన్నీటి పర్యంతం అయిన కుటుంబ సభ్యులు





**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** నందమూరి తారకరత్న అంత్యక్రియలు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిశాయి. ఫిలించాంబర్ నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగింది. వైకుంఠ రథంలో చంద్రబాబు, బాలకృష్ణ, తారకరత్న కుటుంబసభ్యులు ఉన్నారు. తారక్, కల్యాణ్? రామ్, నారా లోకేశ్ కూడా అంత్యక్రియలకు హాజరయ్యారు. తారకరత్న పాడెను బాలకృష్ణ, నందమూరి కుటుంబీకులు మోశారు. తండ్రి మోహన కృష్ణ చేతుల మీదుగా అంతిమ సంస్కారాలు జరిగాయి. తారకత్నకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రజలు, అభిమానులు, టీడీపీ నేతలు భారీగా

# తగ్గుముఖం పడుతున్న వంటనూనెల ధరలు

## దిగుమతులు పెరగడంతో దారికొస్తున్నట్లు అంచనా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** దేశంలో వంటనూనెల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత కొంత కాలంగా ధరలు దిగొచ్చాయి. ప్రస్తుతం ఆయిల్ నిల్వలు బాగా పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టినట్టు సమాచారం. రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచి దిగుమతులు జోరుగా సాగుతున్నాయి. కాని కార్పొరేట్ సంస్థల చేతుల్లో ఆయిల్ వ్యాపారం చిక్కుకుపోవడం వల్ల ధరలను ఆయా సంస్థలే శాసించడం గమనార్హం. దేశ ఆర్థిక రంగాన్ని ఓ 3లో

# నేడు లోకేశ్ పాదయాత్ర తిరిగి ప్రారంభం



3లో

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** నందమూరి తారకరత్న మృతితో వాయిదా పడ్డ నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం నుంచి తిరిగి ప్రారంభం కానుంది. శివరాత్రి రోజు విరామం అనంతరం 23వ రోజు యువగళం పాదయాత్ర ఆదివారం ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో తారక రత్న మరణించడంతో

# సంపాదకీయం

## ప్రజాప్రతినిధుల పెన్షన్ రద్దుకు పోరాడాలి !

చేతిలో అధికారం ఉందికదా అని రాజకీయ నేతలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా చట్టాలు చేయడంలో సిద్ధహస్తులుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇందుకు అన్ని పార్టీలదీ ఒకే దారి. ప్రజలకు పనికివచ్చే పనుల్లో మాత్రం నిర్లక్ష్యం నిరంతరాయంగా ఉంటూనే ఉంది. ఎలాంటి బాధ్యత లేకున్నా ఎమ్మెల్యేలు,ఎంపిలు అయిన వారికి సకల సౌకర్యాలతో పాటు..జీతాలు, భత్యాలు,పెన్షన్లు ఉన్నాయి. కానీ గొడ్డు చాకిరీ చేస్తున్న ఉద్యోగలకు పెన్షన్ మాత్రం ఎత్తేశారు. ఇదేమిటంటే.. ఖజానాపై భారం పడుతుం దని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. ఉద్యోగాలు చేసే ఉద్యోగులకు లేని పెన్షన్లు సౌకర్యాలు రాజకీయ పదవులు వెలగబెడుతున్న వారికి మాత్రం ఎందుకన్న దానికి సమాధానం లేదు. రాజకీయంగా వెనకేసు కుంటున్న వారు అన్ని రకాల విలాసాలు పొందుతున్నారు. ముందుగా వీరి భోగాలు, సౌకర్యాలు,జీతాలు, పెన్షన్లపై ప్రజలు యుద్ధం చేయాలి. వీరికి రాజకీయాల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుండా చేయాలి. వీరు ప్రజాసేవ చేస్తామని చెప్పి పదవుల్లోకి వచ్చిన వారికి ఇలాంటి సౌకర్యాలు ఇవ్వాల్సిన అసవరం లేదు. ఇది కేవలం ఉద్యోగుల హక్కుగా చూడాలి. వారికి మాత్రమే పెన్షన్ హక్కుగా రావాలి. ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎత్తి వేయడం ద్వారా మరణశాసనం విధించారు. ఉద్యోగ విరమణ తరవాత మీ చావు మీరు చావండన్న రీతిలో ప్రభుత్వ నిర్ణయం ఉంది. బ్రిటిష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ వున్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు.1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు. హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత ట్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. అప్పటినుంచి నిరాఘాటంగా పెన్షన్ అమలవుతోంది.ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవప్రదమైన భృతిగా పెన్షన్ ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి దీనిని తొలగించారు. పాలకుల దుర్బుద్ధికి ఇది పరాకాష్టగా చూడాలి. పెరుగుతున్న ధరలు, అవసరాల సమయం లో పెన్షన్ల లేకుండా చేయడం దొంగ దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. న్యూ పెన్షన్ స్కీం పేరుతో, గ్యారెంటీ లేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీదికి వదిలి పెట్టడం ద్వారా కేంద్రం నిరంకుశ విధానాలను అమలు చేస్తోంది. దీనిపై కనీసం చర్చ కూడా చేయడంలేదు. చట్టసభల్లో దీనిపై ఎలాంటి ప్రస్తావనా తీసుకుని రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయన్నదానికి ఖచ్చితమైన సమాధానం లేదు. ఇది ఓ రకంగా సుప్రీం తీర్పును కాలరాయడం తప్ప మరోటి కాదు. ఉద్యోగులకు తొలగించిన పెన్షన్ రాజకీయ నాయకులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి. వారేమైనా పరీక్షలు పాసయ్యారా..? వారేమైనా ప్రభుత్వ ఉద్యోగులా అన్నది ఇప్పుడు చర్చించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకోవడంలో కార్పోరేట్ కుట్ర ఉంది. ఆర్థిక సంస్కరణల సమయంలో ప్రపంచ బ్యాంక్ విధించిన షరతలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్ని కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించేందుకు చూపే శ్రద్ధ ఉద్యోగులపై మాత్రం చూపడం లేదు. అలాంటప్పుడు ముందుగా రాజకీయ నాయకుల పెన్షన్లను, జీతభత్యాలను రద్దు చేయాలి. ఇప్పటికే ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ నినాదంతో

సైనికులు పెన్షన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. 2004 తర్వాత అపాయింట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వద్దు, పాత పెన్షన్ విధానమే కావాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా పాలకుల్లో చలనం కానరావడం లేదు. ఎల్ఐసి, పోస్టల్, రైల్వే...ఇలా అన్ని రంగాల వారు పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెద్ద ఎత్తున పెన్షన్ కోసం పోరాడుతున్నారు. ప్రతిదీ సరుకు చేస్తున్న ప్రభుత్వం పెన్షన్‌ని కూడా సరుకుగా మారుస్తున్నది. వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రాజకీయ నాయకులకు ఇచ్చే జీతభత్యాలను కూడా మార్కెట్ వస్తువుగానే చూడాలి. వారికి కూడా పెన్షన్,భత్యాలు కట్ చేయాలి. 10శాతం కంట్రిబ్యూషన్‌తో పెన్షన్‌ని కొనుక్కోమని చెబుతున్నది. ప్రభుత్వం కడుతున్న 10శాతం కాంట్రిబ్యూషన్‌ని కట్టకుండా ఎగనామం పెడుతున్నది. ఇలా సమీకరించిన 20 శాతం ఫండ్లు ప్రభుత్వం తన ఖాతాలో ఏమైనా ఉంచుతుందా అంటే అదీ లేదు. షేర్ మార్కెట్లో కార్పొరేట్ శక్తులకు అందుబాటులో ఉంచుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకి ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న తీరు రాజకీయనాయకుల దుర్నీతికి నిదర్శనంగా చూడాలి. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం అయితే 2100 సంవత్సరానికి పెన్షన్లు అత్యంత భారమైపోతాయని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం పెన్షన్‌కి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని వాదిస్తోంది. ఇదంతా బూటకం. ప్రజలను ఓటుబ్యాంకుగా మార్చి వారికి పందేరాలు చేస్తున్న పథకాలతోనే ఖజానా గుల్లవుతోంది. 2023-24 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం 14 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేస్తున్నామని చెప్పింది. పెన్షన్ వల్లే ఆర్థిక లోటు ఏర్పడుతుందని చెప్పేది నిజమా లేక 14 శాతం నిధులే ఖర్చు అని చెప్పేది నిజమా అన్నది కూడా చెప్పాలి. పెన్షన్ ప్రభుత్వానికి భారం కాదు. ఎందుకంటే వారు చేస్తున్న ఒక్కో ఖర్చుపై చర్చ చేయాలి. అధికారంలో ఉన్న పార్టీల నేతలు ఎంతగా ఖర్చు పెడుతున్నాయో ప్రజలకు వివరించాలి. నిజంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులలో ఉంటే గడచిన ఐదు సంవత్సరాలలో రూ.13 లక్షల కోట్లు కార్పొరేట్లకు ఎలా రాయితీలు ఇచ్చారో కూడా ప్రజలకు తెలియచేయాలి. 5జి స్పెక్ట్రమ్ పేరుతో రూ.2 లక్షల 75 వేల కోట్లు ఎలా సబ్సిడీ ఇచ్చారు? అదానీ ఆదాయం 750 శాతం, అంబానీ ఆదాయం 350 శాతం ఎలా పెరిగింది? నీరవ్ మోడీ లాంటి వారి అప్పులు ఎందుకు తిరిగి రాబట్టలేక పోయారు? ఈ డబ్బులన్నీ ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ కోసం కేటాయిస్తే పెన్షన్ భారం కాదని గుర్తించాలి.ఈ క్రమంలో ముందుగా రజాకయా నేతల జీతభత్యాలు,పెన్షన్లను రద్దు చేసేందుకు ప్రజలు పోరాడాలి. వారిని నిలదీసి ఖజానాపై భారం పడకుండా చూడాలి.

పృధ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

# అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇస్తూనే ఉంటాం

**పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ● బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ సంజీవ్ చద్దా కీలక వ్యాఖ్యలు**

(మొదటి పేజి తరువాయి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (సమ సమాజం): అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదొడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబయిలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్టును అదానీ గ్రూప్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. రూ.5 వేల కోట్లకు ఈ ప్రాజెక్టును అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంక్ ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్ బర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి వేగంగా ఎదిగిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది. ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు (49.1 బిలియన్ డాలర్లు) చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.

# ఉద్యోగుల యూ ట్యూబ్ ఛానళ్లపై నిషేధం

**ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా పేర్కొన్న కేరళ ● అలాంటి ఛానళ్లను మూసేయాలంటే ఆదేశాలు**

తిరువనంతపురం,ఫిబ్రవరి20(సమ సమాజం): కేరళలో పినరయి విజయన్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఏ ఉద్యోగి కూడా యూ ట్యూబ్ ఛానల్ ను నడపరాదని ఆదేశించింది. ఎవరైనా యూట్యూబ్ ఛానళ్లు నిర్వహిస్తే మూసేయాలని ఆదేశించింది. యూట్యూబ్ చానల్ నిర్వహణకు అనుమతి కోరుతూ అగ్నిమాపక సిబ్బంది చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు యూట్యూబ్ చానళ్లు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వడం సాధ్యం కాదని ఆ జీవోలో పేర్కొంది. ఉద్యోగులు ఎవరైనా యూట్యూబ్ ఛానల్స్ నిర్వహిస్తే అది ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని జీవోలో పేర్కొంది. ఉద్యోగులు ఎవరైనా ఇప్పటికే యూట్యూబ్ చానళ్లు నిర్వహిస్తూ ఉంటే వాటిని మూసేయాలని సూచించింది. ఈ మేరకు కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి యూట్యూబ్ ఛానల్ ను నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేసింది. విధులు నిర్వహించే ఏ ఉద్యోగి కూడా యూట్యూబ్ ఛానల్‌ను నడపరాదని స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా అలాచేస్తే కేరళ ప్రభుత్వ ఉద్యోగుల నియమావళి 1960 ప్రకారం ఉల్లంఘనే అవుతుందని తేల్చి చెప్పింది. ఉద్యోగులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను ఉపయోగించేందుకు మాత్రమే వారి వ్యక్తిగత స్వేచ్ఛ పరిమితమని, సబ్‌స్క్రైబర్లను కలిగి ఉండేందుకు, యూట్యూబ్ చానల్ ద్వారా ఆర్థికంగా లబ్ది పొందేందుకు దానిని ఉపయోగించకూడదని జీవోలో పేర్కొంది. యూట్యూబ్ చానల్ నిర్వహణకు అనుమతి కోరుతూ అగ్నిమాపక సిబ్బంది చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు, ఇప్పటికే యూట్యూబ్ ఛానళ్లు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ చానళ్లను మూసివేయాలని ఆ జీవోలో కోరింది.

# పట్టణ ప్రగతిలో వేగం పెంచాలి

**ప్రజలను కూడా బాధ్యులను చేయాలి**

**ప్రజల భాగస్వామ్యంతోనే ఫలితం వస్తుందన్న మంత్రి**




వరంగల్,ఫిబ్రవరి20(సమ సమాజం):రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరిసేలా చేసేందుకు పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టి విజయవంతంచేసింది. ఇప్పుడుఅదే తరహాలో పట్టణ ప్రణాళిక అమలు చేయడంతో మంచి ఫలితాలు సాధించింది. సిఎం కెసిఆర్ ఈ మేరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కష్టపడడంతో మంచి ఫలితాలు వచ్చాయి. అయితే ప్రజల్లో కూడా మనవాడ, మన గ్రామం అన్న భావన రావాలని, అప్పుడే ఫలితాలు మరింతగా ఉంటాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. ఇప్పటికే పలు విడతలుగా పల్లె,పట్టణ ప్రణాళిక ప్రకారం పనులు చేసి.. శాశ్వతంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామాల కంటే ఎక్కువ ఆదాయం, ఎక్కువ నిధులు ఉండే మున్సిపాలిటీల్లో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు అనుకుంటే పట్టణాలు స్వచ్ఛతను సంతరించుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. పల్లెల్లో డంపింగ్‌యార్డులు, ఇంకుడు గుంతలు, శ్మశాన వాటికలు, డ్రెయినేజీలు శుభ్రం చేయడం, విద్యుత్ సమస్యలను పరిష్కరించడం, శిథిల భవనాలను కూల్చివేయడం, పాత బావులను పూడ్చివేయడం వంటి పనులు చేపట్టడంతో ప్రస్తుతం గ్రామాలు సుందరంగా తయారవుతున్నాయి. పల్లెల మాదిరిగానే పట్టణాలను అభివృద్ధి చేసేందుకు పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టామని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క మున్సిపాలిటీలోనూ ప్రజలు విధిగా డస్ట్‌బిన్‌లలోనే చెత్త వేసేలా,చెత్తబండి వచ్చినప్పుడు అందులో వేయడం అలవాటుగా చేశారు. ప్రతిరోజూ ప్రతీ గల్లీకి చెత్తబండి తిరిగేలా ఏర్పాట్లు చేసారు. అయితే మున్సిపాలిటీలకు ఇంకా అవసరమైన మేరకు ట్రాక్టర్లు కొనుగోలు చేయాల్సి ఉంది.ప్రతీ వార్డుకు కౌన్సిలర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి. అలాగే పల్లెల్లో మాదిరిగానే మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు, వారి సంఖ్యనూ పెంచాలి. ఎప్పటికప్పుడు వారికి జీతాలు టంఛనుగా వచ్చే ఏర్పాటు చేయాలి. సానిటేషన్ విభాగం అధికారులు.. ప్రజాప్రతినిధులు సమస్యలు తెచ్చినప్పుడే కాకుండా మిగతా సమయాల్లోనూ వార్డుల పర్యటన చేయాలి. పట్టణాలకు నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. పట్టణాల్లో సరైన టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల నిత్యం ఇబ్బందులకు గురవుతుంటారు. పురుషులు ఎక్కడో ఒకచోట బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. మహిళల పరిస్థితి అయితే చాలా దారుణంగా ఉంటోంది. ఇంటి దగ్గరి నుంచి బయలుదేరి మళ్లీ ఇంటికి వెళ్లే వరకూ ఊపిరి బిగపట్టుకోవాల్సిన పరిస్థితి. పట్టణాల్లోని వ్యాపార సవముదదాయాలు, దుకాణాల్లో కూడా ప్రస్తుతం ఎక్కడా టాయిలెట్స్ సౌకర్యం సరిగ్గా లేదు. వ్యాపార సముదాయాలు ఉన్నవారందరికీ నోటీసులు ఇచ్చి టాయిలెట్స్ నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించాలి. అలాగే పే అండ్ యూజ్ పద్ధతిలో సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి. బస్టాండ్‌లలో ప్రస్తుతం టాయిలెడ్స్ పూర్తిస్థాయిలో లేవు.. కొత్తగా టాయిలెట్స్ నిర్మించి.. వాటి నిర్వహణ చేసేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా జిల్లాకేంద్రంలో వెంటనే ఈ పనులు చేపట్టాలి. దీనివల్ల బహిరంగ మూత్ర విసర్జన తగ్గిపోతుంది. చెత్త శుద్ధి, డ్రెయినేజీలు శుభ్రం, బహిరంగ మూత్ర విసర్జనను తగ్గించడంతోపాటు మున్సిపాలిటీల్లో మరిన్ని సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. గ్రామాల్లో మాదిరిగానే విద్యుత్ సమస్యలు పట్టణాల్లోనూ అధికంగా ఉన్నాయి.

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే

(మొదటి పేజి తరువాయి) కురిపించారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలన్నీ తప్పే అని ఆరోపించారు. నిరూపించేందుకు నేను సిద్ధం.. బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దమ్ముంటే డేట్, టైం, వేదిక ఫిక్స్ చేసి నా సవాల్ ను స్వీకరించాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలను వేధిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కేసీఆర్ మోచేతి నీళ్లు తాగుతూ కొందరు పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా మారారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్ల అంతు చూస్తామన్నారు. బిచ్చమెత్తుకునేలా చేస్తామన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతాం రుణాలివ్వండి అంటూ రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి లేఖ రాసిందని చెప్పారు బండి సంజయ్. అయినప్పటికీ కేంద్రమే మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ బెదిరిస్తోందంటూ ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పడం సిగ్గు చేటన్నారు.



బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపైనా రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ పచ్చి అబద్దాలేనని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఇస్తున్న నిధుల విషయంలో ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. ఈ మూడు అంశాలపై బహిరంగ చర్చకి రావాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు దమ్ముంటే డేట్, టైం ఫిక్స్ చేసి నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ విసిరారు.

# సేంద్రియ పంటలకే మార్కెట్‌లో డిమాండ్

**పరిస్థితులకు అనుగుణంగా పంటల విధానం**

**రైతులకు శాస్త్రవేత్తల సూచన**



నిజామాబాద్,ఫిబ్రవరి20(సమ సమాజం): రైతులు అప్పుల నుంచి బయటపడేందుకు లాభసాటి, నాణ్యమైన పంటలు పండించాలని వ్యవసాయవేత్తలు సూచిస్తున్నాచారు. మారుతున్న పరిస్థితుల్లో డిమాండ్ ఉన్న పంటలను కేవలం సేంద్రియ పద్దతుల్లో పండించడం ద్వారా లాభాలు ఆర్జించాలన్నారు. అలాగే దీనిని అలవాటు చేసుకోవాలని అన్నారు. దుకాణాదారుల మోసపూరిత మాటలు నమ్మకూడదని, సారవంతమైన భూములను కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. అప్పుడే పంటలకు అంతర్జాతీయంగా కూడా డిమాండ్ ఉంటుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్, అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని చెప్పారు. రసాయన ఎరువుల వాడకంతో రైతులు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. రైతులు ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు పండించడంతో నష్టపోతున్నారని అన్నారు. జొన్న, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలను పండించాలని సూచించారు. రైతులు పత్తిని సీసీఐ వారికి అమ్మకుండా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మడంతో నష్టపోతున్నారని తెలిపారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించాలని, అంతరిస్తున్న అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. 267 రకాల పురుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, జిల్లాలో వంద ఏండ్లకు పైగా పత్తి పంట సాగు చేస్తున్నారని, నిపుణులు, అనుభవజ్ఞులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల ప్రకారం వ్యవసాయం చేయాలని సూచించారు. దిగుబడి పెరుగుతున్న కొద్దీ ధరలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయరంగంలో పురాతన పద్ధతులను పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు వారి అనుభవాలను, సూచనలను అందించారు. పంట కాపాడుకొనే సమయంలో ఫెన్సింగ్‌కు విద్యుత్ అమర్చడంతో రైతులు మరణించడం, ఆ రైతు కుటుంబాలు అనాథలు అవుతున్నారని తెలిపారు.

# రుణయాప్ వేధింపులకు మరొకరు బలి



ఖమ్మం,ఫిబ్రవరి20(సమ సమాజం): పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఆన్?లైన్ రుణ యాప్ లు కొకోల్లలుగా వస్తున్నాయి. అమాయకులకు అప్పు ఇచ్చి లక్షల్లో దండుకుంటున్నాయి. అప్పు తీర్చినా కూడా వేధింపులు ఆపడం లేదు. ఇలా రుణ యాప్ వేధింపులు తాళలేక చాలా మంది ప్రాణాలు తీసుకున్నారు. తాజాగా ఖమ్మంలో ఓ యువకుడు ఆన్ లైన్ రుణ యాప్ వేధింపులకు బలయ్యాడు. పురుగు మందు తాగి బలన్మరణానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన అతన్ని ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. ఖమ్మం జిల్లా బాపూజీ తండాకు చెందిన భూక్యా భావ్‌సింగ్ కుమారుడు ఆకాశ్ ఖమ్మంలోని ఓ బంగారం షాపులో పనిచేస్తున్నాడు. ఓ ఆన్‌లైన్ యాప్ లో అతను రూ.6 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పును సకాలంలో చెల్లించడంతోపాటుగా అదనంగా రూ.54 వేలు చెల్లించాడు. అయినా ఆన్ లైన్ రుణ యాప్ వేధింపులు ఆగలేదు. అప్పు చెల్లించకుంటే నీ ఫొటో, మీ కుటుంబ సభ్యుల ఫొటోలు సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరించారు. వేధింపులు ఎక్కువవడంతో ఆకాశ్ ఈ నెల 9న తాను పనిచేసే షాపు వెనుకనే పురుగు మందు తాగాడు. షాపు యాజమాన్యం గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రుణ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలి పోలీసులు సూచిస్తున్నారు. రుణ యాప్ లకు చాలా వాటికి ఆర్బీఐ అనుమతి లేదు. డిజిటల్ లెండింగ్‌పై ఆర్బీఐ వర్కింగ్ గ్రూప్ భారతీయ ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం దాదాపు 1,100 లెండింగ్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో దాదాపు 600 చట్టవిరుద్ధమైనగా ఉన్నాయి. తిరుపతికి చెందిన ఓ వ్యక్తి లోన్ యాప్ ద్వారా రూ.3 వేల రుణం తీసుకున్నారు. ఛార్జీలు పోగా రూ.2,200 నగదు ఖాతాకు జమ చేశారు. వారంలోపు డబ్బు చెల్లించాలని చెప్పాడు. కానీ అతను డబ్బు చెల్లించకపోవడంతో.. వాళ్లే ఫోన్ చేసి మరో యాప్ ద్వారా ఇంకోసారి రుణం ఇచ్చి పాత బాకీ జమ చేయించుకున్నారు. ఇలా 19 యాప్‌ల ద్వారా 34 సార్లు రుణం ఇచ్చినట్లే ఇచ్చి చివరకు రూ.లక్షల్లో బాకీ ఉన్నట్లు చూపించారు. ఆ తర్వాత వేధింపులు మొదలు పెట్టారు.

# కంటోన్మెంట్‌కి ఉపఎన్నిక నిర్వహిస్తారా?

హైదరాబాద్,ఫిబ్రవరి20(సమ సమాజం): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న ఆదివారం కన్నుమూశారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో ఒక సీటు ఖాళీ అయింది. అయితే ఆ సీటుకి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు నేతలు సంతాపం తెలిపారు. నేడు బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు వెల్లడించారు. సాయన్నకు భార్య గీత, ముగ్గురు కుమార్తెలు నమ్రత, లాస్య నందిత, నివేదిత ఉన్నారు. వీరిలో లాస్య నందిత గతంలో జీహెచ్ఎంసీ కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 1951 మార్చి 5న జన్మించిన సాయన్న.. డిగ్రీ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు.సిండికేట్ బ్యాంక్ ఉద్యోగిగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో చేరారు. 1986లో గా బల్దియా ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేసిన సాయన్న ఓడిపోయారు. అనంతరం 1994లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి తొలిసారిగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత 1999, 2004లో కూడా కంటోన్మెంట్ నుంచి సైకిల్ గుర్తుపై పోటీ చేసి హ్యాట్రిక్ విజయాలతో రికార్డు సృష్టించారు. 1999లో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మళ్లీ టీడీపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2016లో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచారు. ఇక్కడి నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఇదిలా ఉంటే..కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న ఆదివారం కన్నుమూయడంతో అక్కడ ఉప ఎన్నిక ఉంటుందని అంతా భావించారు. కానీ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఉండవు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 151%ూ% ప్రకారం, ఎన్నికల సంఘం కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక నిర్వహించదు. ఈ చట్టం ప్రకారం జి. సాయన్నకు ఎమ్మెల్యేగా ఏడాది పదవీ కాలం లేదు కాబట్టి సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. సాయన్న ఎమ్మెల్యేగా పదవీకాలం కేవలం తొమ్మిది నెలలే మిగిలి ఉంది. సాధారణంగా, ఒక ఎమ్మెల్యే మరణించిన లేదా రాజీనామా చేసిన తర్వాత ఆరు నెలల్లోపు ఉప ఎన్నికలు నిర్వహిస్తారు. కానీ ఎమ్మెల్యే పదవీకాలం ఏడాది కంటే తక్కువ ఉంటే లేదా ఉప ఎన్నిక నిర్వహించే స్థితిలో లేనట్లయితే ఎన్నికల సంఘం ఉప ఎన్నిక నిర్వహించదు. కష్టమని ధృవీకరిస్తుంది.

# కన్నడ సినీ దర్శకుడు ఎస్‌కే భగవాన్ కన్నుమూత



(మొదటి పేజి తరువాయి) ఇందులో ఎక్కువ సినిమాల్లో రాజ్‌కుమార్ హీరోగా నటించారు. ఈ జంట దొరై భగవాన్‌గా ఫేమస్ అయ్యారు. దొరై మరణంతో భగవాన్ దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. భగవాన్ మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు.

# సాయన్నకు పలువురు నివాళి



(మొదటి పేజి తరువాయి) న్నారు. కంటోన్మెంట్‌లో ఐదుసార్లు ఎమ్మెల్యే పనిచేశారని గుర్తుచేశారు. ఆయన ప్రజాదరణ కలిగిన నాయకుడన్నారు. సాయన్న మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటున్నాని తెలిపారు. సాయన్న భౌతికకాయానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా షుగర్, బిపి, గుండె, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న సాయన్న ఆదివారం మృతి చెందారు. సిఎంకెసిఆర్ సహా మంత్రులు,ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నేతలు ఆయనకు నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. సాయన్న సేవలను గుర్తు చేసుకున్నారు. అనారోగ్యంతో ఈనెల 16వ తేదీన సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు ఐసియూలో ఉంచి సేవలం దించారు. సాయన్నకు షుగర్ లెవల్స్ పూర్తిగా పడిపోయి ఆదివారం మధ్యాహ్నం 1.50 గం టలకు తుదిశ్వాస విడిచారు. సాయన్న పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు అశోక్‌నగర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. సాయన్న మరణవార్త విన్న కంటోన్మెంట్‌లోని బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. సాయన్న మృతిపై రాష్ట్ర ముఖ్యమం త్రి కె. చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్య క్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే కెసిఆర్ అశోక్‌నగర్ చౌరస్తాలో ఉన్న సాయన్న ఇంటికి చేరుకొని ఆయన పార్థివదేహం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబీకులను సి ఎం పరామర్శించారు. ఐదుసార్లు శాసనసభ్యుడిగా, వివిధ పదవుల ద్వారా సాయన్న చేసిన ప్రజాసేవ చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా సాయన్నతో ఉన్న తన అనుబంధాన్ని సిఎం గుర్తుచేసుకున్నారు. సాయన్న మృతి పట్ల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, మహమ్మూద్‌అలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమాలకర్, మల్లారెడ్డి, జగదీష్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సబితా ఇందిరారెడ్డి, ఎంఎల్‌సిలు కవిత, ప్రభాకర్, ఎంపీలు కె. కేశవరావు, నామా నాగేశ్వర్‌రావు, జోగినపల్లి సంతోష్‌కుమార్, రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్, రవిచంద్ర, టిడిపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి. సాయన్న, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు అరవింద్‌కుమార్‌గౌడ్, బక్కని నర్సింహులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపిలు డాక్టర్ కె. లక్ష్మణ్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతక్క తదితరులు ఉన్నారు. సాయన్న 1951 మార్చి 5న నగరంలోని చిక్కడపల్లిలో జన్మించారు. 1981లో ఓయు నుంచి బీఎస్సీ పూర్తి అనంతరం ఎల్ఎల్‌బి విద్యను పూర్తి చేశారు. ఆయనకు భార్య గీత, ముగ్గురు కూతుర్లు నమ్రత, నివేదిత, లాస్యనందిత ఉన్నారు. స్టేట్‌బ్యాంక్ ఇండియాలో క్యాషియర్ విధులను నిర్వర్తించారు. అనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల మధ్య తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఆరంగ్రేటం చేశారు. 1989లో దోమలగూడ కౌన్సిలర్ బరిలో నిలిచి ఓటమి చవిచూశారు. అనంతరం కంటోన్మెంట్ ఎస్సీ నియోజకవర్గం కావటంతో టిడిపి నుంచి 1994లో మొదటిసారి ఎంఎల్ఏగా విజయం సాధించారు. అనంతరం 1999, 2004లో ఎంఎల్ఏగా హ్యాట్రిక్ సాధించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ శంకర్‌రావు చేతిలో ఓటమి పాలయ్యారు. తిరిగి 2014 టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలిచి 2015లో అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో అప్పటి కేంద్ర మంత్రి సర్వేసత్యనారయణపై ఘన విజయం సాధించారు. షుగర్‌తో బాధపడుతూ 2018 ఎన్నికల సమయంలో ప్రచారంలో దృష్టి సారించక పోవడంతో ఆరోగ్యం క్షీణించింది. సాయన్నకు ఎన్నికల ఫలితాల సమయంలో ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో ఉన్నప్పుడే ఆయన 2018 ఎంఎల్ఏగా గెలిచారని వార్త విన్నారు. తన అరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం అశోక్‌నగర్ నుంచి కార్ఖానాలోని ఆయన క్యాంపు కార్యాలయానికి వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకునే వారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ఐదు సార్లు ఎంఎల్ఏగా గెలిచి కంటోన్మెంట్ ప్రజల కుటుంబాల్లో ఒక సభ్యుడుగా ఉండేవాడు సాయన్న. కార్ఖానలో నిత్యం పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు ప్రజలతో సందండిగా ఉండే సాయన్న క్యాంపు కార్యాయంలో ఒక్కసారిగా నిశబ్దం చోటు చేసుకుంది. సాయన్న మరణవార్త విన్న అభిమానులు చూడటానికి ఆయన నివాసానికి తరలివచ్చారు.

# కార్పెట్‌పై నడుస్తూ పడిపోయిన తమిళిసై



(మొదటి పేజి తరువాయి) కానీ తాను కిందపడిన ఈ వార్త టీవీల్లో హైలైట్ అవుతుందంటూ సరదాగా అన్నారు. హైబ్రిడ్ రాకెట్ లాంచ్ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ తమిళిసై వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగించారు. ఆ తర్వాత ఆమె నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా కార్పెట్‌పై జారి పడిపోయారు. సుమారు 3500 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 6 నుంచి 12వ తరగతి చదివే 5వేల మంది విద్యార్థులు తయారుచేసిన 150 మినీ హైబ్రిడ్ ఉపగ్రహాల (పైకో శాటిలైట్స్)ను ప్రయోగించారు. ఈ రాకెట్ ప్రయోగాన్ని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ ఫౌండేషన్, మార్టిన్ ఫౌండేషన్, స్పేస్ జోన్ ఇండియా సంయుక్తంగా చేపట్టాయి. తమిళనాడులోని మామల్లాపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్.. నడుస్తూ నడుస్తూ ఒక్కసారిగా కాలు జారి కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆమెను పైకిలేపారు. అయితే గవర్నర్‌కు ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మామల్లాపురం సమీపంలోని పత్తిపురం గ్రామంలో జరిగిన మొదటి హైబ్రిడ్ రాకెట్ ప్రయోగ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ క్రమంలో తన కారు దిగి వెళ్తుండగా నడుస్తూ నడుస్తూనే ఒక్కసారిగా కాలు స్లిప్ అవడంతో కింద పడిపోయారు. అయితే తాను కిందపడిపోయినందున ఈ వార్త టీవీల్లో బ్రేకింగ్ న్యూస్, బిగ్ న్యూస్ అవుతుందని చమత్కరించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమం గురించి పెద్దగా చర్చ జరుగుతుందో లేదోకానీ తాను కిందపడిపోవడం మాత్రం పెద్ద వార్తవుతుందంటూ సరదాగా పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ తమిళిసై అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ముగిసిన తారకరత్న అంత్యక్రియలు



(మొదటి పేజి తరువాయి) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 23 రోజుల తర్వాత తారకరత్న మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తారకరత్నకు కుటుంబ సభ్యులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. తండ్రి మోహన్‌కృష్ణ చేతుల మీదుగా అంత్యక్రియలు పూర్తయ్యాయి. తారకరత్న చితికి మోహనకృష్ణ నిప్పుపెట్టారు. చివరిసారి తారకరత్న నుదిటిపై తండ్రి మోహనకృష్ణ ముద్దుపెట్టి కన్నీరుమున్నీరయ్యారు. ఈ దృశ్యాలు అక్కడున్న వారిని సహా, టీవీలలో చూసినవారిని కలచివేశాయి. కాగా తారకరత్న పాడెను చిన్నాన్న రామకృష్ణ , బాలకృష్ణ, ఇతర బంధువులు మోసి రుణం తీర్చుకున్నారు. భారమైన హృదయాలతో తారకరత్నను చంద్రబాబు, ఎంపీ విజయసాయి, బాలకృష్ణ, టీడీపీ నేత అచ్చెన్నాయుడు, కుటుంబసభ్యులు, అభిమానులు సాగనంపారు. అంత్యక్రియల్లో నందమూరి కుటుంబసభ్యులు, టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ పాల్గొన్నారు. అంతకుముందు ఫిల్మ్‌ఛాంబర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్తానం వరకు కొనసాగింది. ఆయనను కడసారి చూసేందుకు భారీగా అభిమానులు, నందమూరు ఫ్యాన్స్ తరలివచ్చారు. వివాదరహితుడైన తారకరత్న అంటే అందరికీ అభిమానమే.. ప్రతి విషయాన్ని ఆయన ఎంతో పాజిటివ్‌గా తీసుకునేవారట. అందుకే తారకరత్నను కడసారి చూసేందుకు భారీగా తరలి వచ్చారు. తారకరత్నతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్, కేంద్రమాజీమంత్రి పురందేశ్వరి సైతం అంతిమయాత్రలో పాల్గొన్నారు. తారకరత్నను ఆసుపత్రిలో చేర్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్నీబాలకృష్ణే దగ్గరుండి చూసుకున్నారు. అంత్యక్రియలు కూడా బాలకృష్ణ సూచనలతోనే నిర్వహించారు. మృత్యువుతో 23 రోజులుగా పోరాడిన నందమూరి తారకరత్న(40) శనివారం రాత్రి బెంగళూర్‌లోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని బెంగళూర్ నుంచి రోడ్డు మార్గంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని తన నివాసానికి ఆదివారం ఉదయం తీసుకువచ్చారు. తారకరత్నను కడసారి చూసేందుకు బంధువులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు, స్థానికులు పెద్దఎత్తున ఆయన ఇంటికి చేరుకున్నారు. దాంతో ఆయన నివాసం జన సంద్రమైంది.

# 22న బిశ్వభూషణ్‌కు వీడ్కోలు

## కొత్త గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక



విజయవాడ, ఫిబ్రవరి 20 (సమ సమాజం): ఈనెల 22న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వీడ్కోలు పలకనుంది. అలాగే అదే రోజు సాయంత్రం నూతన గవర్నర్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలికేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ పి.జాషువా, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ వివిధ అధికారులతో సమీక్ష జరుపుతున్నారు. కాగా వారం రోజుల క్రితం పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను కేంద్రం నియమించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్‌గా రిటైర్డ్ జడ్జి జస్టిస్ అబ్దుల్ నజీర్ ను నియమించింది. ఏపీ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛతీస్‌ఘడ్ రాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా రమేష్, సిక్కిం గవర్నర్‌గా లక్ష్మణ్‌ప్రసాద్, అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా త్రివిక్రమ్ పట్నాయక్, జార్ఖండ్ గవర్నర్‌గా రాధాకృష్ణన్, అసోం గవర్నర్‌గా గులాబ్‌చంద్ కటారియా, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా శివప్రసాద్ శుక్లా, మణిపూర్ గవర్నర్ అనసూయ, లడఖ్ గవర్నర్‌గా బీడీ మిశ్రా, నాగాలండ్ గవర్నర్‌గా గణెళిషన్, మేఘాలయ గవర్నర్‌గా ఫాగు చౌహాన్, బీహార్ గవర్నర్‌గా విశ్వనాథ్ అర్లేకర్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బి.డి.మిశ్రాను కేంద్రం నియమించింది.

# పోలీస్ వ్యవస్థ దిగజారింది

## కెసిఆర్ మోచేతి నీళ్లు తాగుతున్నారు: బండి

(మొదటి పేజి తరువాయి) **హైదరాబాద్, ఫిబ్రవరి 20 (సమ సమాజం):** పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. పోలీసులకు కొట్టే అధికారం ఎవరిచ్చింద్రని ప్రశ్నించారు. గూండాలకు తుపాకుల లైసెన్సు ఇస్తారా..?అని నిలదీశారు. ఈనెల 5న బీఆర్ఎస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడి చేశారని బండి సంజయ్ ఆరోపించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో మూర్ఖత్వపు బీఆర్ఎస్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈటల విజయం సాధించారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఈప్రాంతంలో ఈటలకు ప్రోటోకాల్ పాటించడం లేదని విమర్శించారు. ఈటల కాన్వాయ్ పై రాళ్లతో దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలైతే తమ కార్యకర్తలపై కేసులు పెడతారా..?అని ప్రశ్నించారు.


# నేడు లోకేశ్ పాదయాత్ర తిరిగి ప్రారంభం

(మొదటి పేజి తరువాయి) వాయిదా పడింది. ఆదివారం తెల్లవారు జామున లోకేష్ తారకరత్నను కడసారి చూసేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడ మహాప్రస్థానంలో తారకరత్న అంత్యక్రియలు పూర్తయిన వెంటనే సోమవారం రాత్రి శ్రీకాళహస్తికి చేరుకుంటారు. మంగళవారం యధావిధిగా యాత్ర కొనసాగుతుంది. శ్రీకాళహస్తిలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమై మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు కోబాక విడిది కేంద్రంలో రాత్రి బస చేస్తారు.

## తగ్గుముఖం పడుతున్న వంటనూనెల ధరలు

(మొదటి పేజి తరువాయి) కుదుపుకుదిపి, ఎల్ఐసీ, బ్యాంక్‌లను కుదేలయ్యేట్టు చేసిన అదానీ కూడా ఆయిల్ రంగాన్ని ఏలేస్తున్నారు.జెమిని, ఫ్రీడమ్, రుచి వంటి సుమారు ఏడెనిమిది సంస్థల చేతుల్లో ఆయిల్ వ్యాపారం ఉంది. గతంలో కరోనాకు ముందు వరకూ సన్‌ఫ్లవర్ లీటర్ ఆయిల్ రూ.90 ఉండేది. ఒకానొక సమయంలో రూ.200 దాటేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వాల ఉదాసీనవైఖరి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాయడం వంటి కారణాల వల్ల ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే. కొంతకాలం ఉక్రెయిన్ యుద్ధం వల్ల దిగుమతులు ఆగిపోయాయనే కారణాలు చెప్పారు. సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి ముడిసరుకు ప్రతి రోజూ దిగుమతి అవుతూనే వస్తోంది. నిత్యావసర సరుకు కాబట్టి, కార్పొరేట్ సంస్థలు ఇష్టానుసారం ధరలు పెంచేశాయి. కానీ ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసన రావడంతో పాటు ప్రభుత్వాలకు ఈ ఆయిల్ జిడ్డు అంటుకునే పరిస్థితి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆరు నెలల నుంచి కొద్దిగా ధరలు తగ్గాయి. సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ఫ్రీడమ్ ధర రూ.138లకు తగ్గింది.పామాయిల్ ధర రూ.95 వరకూ ఉంది. మరో రకం రూ.92 వరకూ ఉంది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు తొలగించడంతో ఎవరి ఇష్టం వారిదైంది. ప్రభుత్వాలేమీ పట్టించుకునే పరిస్థితి లేదు.దీంతో వివిధ కంపెనీలు వివిధ బ్రాండ్లతో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్కో బ్రాండ్‌కు ఒక్కో ధర కనిపిస్తోంది. ఒక సంస్థ ఒక ధర నిర్ణయిస్తే, మరో సంస్థ కొంచెం తగ్గించి ధర పెడుతుంది. ఇది పెద్దగా తేడా ఉండదు. వాస్తవానికి సరుకు ప్రజల అవసరాలకంటే ఎక్కువగా ఉన్నప్పుడు ధరలు తగ్గడం మార్కెట్ సూత్రం. కానీ ఇక్కడ కొరత ఉన్నప్పుడు మాత్రమే ధర పెంచేస్తున్నారు. నిల్వలు పెరిగినా ధరలు మాత్రం ఎక్కువగా తగ్గించడంలేదు. ప్రస్తుతం అందు బాటులో ఉన్న వంటనూనెల నిల్వలను బట్టి, మరింతగా ఆయిల్ ధరలు తగ్గవలసి ఉందని మార్కెట్ పరిశీలకుల అంచనా. అయితే గతంతో పోలిస్తే మాత్రం ధరలు తగ్గాయనే అంటున్నారు.

# సుప్రీంకు చేరిన శివసేన పంచాయితీ




(మొదటి పేజి తరువాయి) అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరించింది. రేపు(మంగళవారం) మళ్ళీ బెంచ్ ముందు ప్రస్తావించాలని సూచించింది. ఈ నెల 17 ఎన్నికల సంఘం షిండే నేతృత్వంలోని వర్గాన్ని నిజమైన శివసేనగా గుర్తించి దానికి విల్లు, బాణం ఎన్నికల గుర్తును కేటాయించాలని ఆదేశించింది. అయితే దీనిని ఉద్ధవ్ ఠాక్రే వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టింది. శివసేన పార్టీ పేరు,గుర్తు ఏక్ నాథ్ షిండేకు కేటాయించడం వెనుక రూ.2000 కోట్ల డీల్ జరిగిందని సంజయ్ రౌత్ ఆరోపించారు. త్వరలోనే దీనికి సంబంధించి చాలా విషయాలు బయటకొస్తాయని చెప్పారు.

# సిజేరియన్ డెలివరీలు సరికాదు




(మొదటి పేజి తరువాయి) ఇన్ఫెక్షన్ కంట్రోల్ కి కూడా నిధులు ఉన్నాయని, వాటిని వాడండని ఆదేశించారు. పేషెంట్లను మీ కుటుంబ సభ్యులుగా భావించండని మంత్రి హరీష్ రావు చెప్పారు. డెత్ ఆడిట్ ఎఫెక్టివ్ గా చెయ్యాలని, పేషెంట్లను నిర్లక్ష్యం చేయకూడదని, జనం డబ్బే నుంచే మీకు జీతాల రూపంలో వస్తోందని తెలిపారు. మీకు ఏమన్నా ఇబ్బందులు ఉంటే చెప్పండన్న మంత్రి.. న్యూట్రిషన్ కిట్స్ 4 లక్షల మంది గర్భవతులకు ఇస్తామని స్పష్టం చేశారు. . నార్మల్ డెలివరీ కోసం ప్రెగ్నెన్సీ ఉమెన్ కి ఎక్సర్సైజ్ లు చేయిస్తున్నామని తెలిపారు. సెక్షన్స్ తగ్గించమని చెబుతుంటే, రివర్స్ లో చేస్తున్నారన్న ఆయన.. సీ సెక్షన్స్ లో దేశంలోనే ఫస్ట్ ప్లేస్ లో ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రష్యాకు షాకిచ్చిన జోబైడన్

## అకస్మాత్తుగా కీవ్‌లో ప్రత్యక్షం

## ఉక్రెయిన్ యుద్ధానికి ఏడాది పూర్తవ్వడంతో మద్దతు



కీవ్,ఫిబ్రవరి20(సమ సమాజం): అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాకు షాకిచ్చారు. అకస్మాత్తుగా ఆయన ఉక్రెయిన్‌లో ప్రత్యక్షమయ్యారు. కీవ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. రష్యా కారణంగా మరణించిన సైనికుల స్మారకం వద్ద నివాళులర్పించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాది అయింది. ఈ తరుణంలో రెండు దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో బైడెన్ అకస్మాత్తుగా ఉక్రెయిన్‌లో పర్యటించడం కలకలం రేపుతోంది. ఉక్రెయిన్ ప్రజలకు మద్దతు తెలిపేందుకు బైడెన్ వచ్చినట్లు భావిస్తున్నారు. భయపడవద్దని, తామున్నామని భరోసా ఇచ్చేందుకే బైడెన్ ఆలస్యంగానైనా ఉక్రెయిన్‌లో అడుగుపెట్టారు. బైడెన్ పర్యటనపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎలా స్పందిస్తారోనని అంతర్జాతీయ పరిశీలకులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడొకరు ఉక్రెయిన్‌లో పర్యటించడం 2008 తర్వాత ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా బైడెన్ ఉక్రెయిన్‌కు భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించే అవకాశాలు కనపడుతున్నాయి. 500 మిలియన్ డాలర్లను ఆయన సాయంగా ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. బైడెన్ ఉక్రెయిన్ పర్యటన కారణంగా రష్యాతో అమెరికా సంబంధాలు మరింత దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి. యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశాలను అంతర్జాతీయ పరిశీలకులు తోసిపుచ్చడం లేదు.

## ఆల్ రౌండర్ గా అశ్విన్ రికార్డులెన్నో..



భారత స్పిన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తున్నాడు. ఈ క్రమంలో రవిచంద్రన్ అశ్విన్ ఇప్పుడు భారత క్రికెటర్ల జాబితాలో చేరాడు. బౌలింగ్‌లో అశ్విన్ తన నైపుణ్యంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. అందుకే రోజురోజుకు వికెట్లు తీస్తూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారని, అయితే బ్యాటింగ్‌లో కూడా అశ్విన్‌కు అపారమైన సత్తా ఉంది. రవిచంద్రన్ అశ్విన్ తన బ్యాటింగ్ ఆధారంగా భారత జట్టును ఒక్కసారి కాదు చాలాసార్లు కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ కారణంగా, అతను టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్‌లో రవీంద్ర జడేజా తర్వాత నంబర్-2 స్థానంలో ఉన్నాడు. అతను అత్యుత్తమ ఆల్ రౌండర్ కావడం ఇప్పుడు మరో కొత్త రికార్డు ద్వారా ధృవీకరణ అయింది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 5000 పరుగులు, 700 వికెట్లు సాధించిన ఐదో ఆటగాడిగా అశ్విన్ నిలిచాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో అశ్విన్ ఈ రికార్డు సృష్టించాడు. రవిచంద్రన్ అశ్విన్ కంటే ముందు, భారతదేశానికి చెందిన చాలా మంది వెటరన్ ఆల్ రౌండర్ ఆటగాళ్లు ఈ స్థానాన్ని సాధించారు. వినోద్ మన్కడ్: ఈ జాబితాలో వినోద్ మన్కడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 11,591 పరుగులు చేశాడు. 782 వికెట్లు కూడా తీసుకున్నాడు. శ్రీనివాస్ వెంకటేశరాఘవన్: శ్రీనివాస్ వెంకటేశరాఘవన్ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 6,617 పరుగులు చేయడంతో పాటు 1390 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్: భారత్‌కు తొలి ప్రపంచకప్ అందించిన కెప్టెన్ కపిల్ దేవ్ పేరు ఈ జాబితాలో మూడో స్థానంలో ఉంది. కపిల్ దేవ్ తన ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 11,356 పరుగులు చేయడంతోపాటు 835 వికెట్లు తీశాడు. అనిల్ కుంబ్లే: ఈ జాబితాలో భారత గ్రేట్ మాజీ బౌలర్ అనిల్ కుంబ్లే పేరు నాలుగో స్థానంలో ఉంది. తన ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో కుంబ్లే 5572 పరుగులతో పాటు 1,136 వికెట్లు తీశాడు. రవిచంద్రన్ అశ్విన్: ఈ జాబితాలో రవిచంద్రన్ అశ్విన్ పేరు ఐదవ స్థానంలో ఉంది. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 5002 పరుగులతో 702 వికెట్లు పడగొట్టాడు.

# వైస్ కెప్టెన్ గా విఫలమైన కేఎల్ రాహుల్

### వైస్ కెప్టెన్ హెూదా తొలగింపు



బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండు టెస్టుల్లోనూ టీమిండియా వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ పూర్తిగా విఫలమయ్యాడు. రెండు మ్యాచ్‌లలో ఈ ఓపెనింగ్ బ్యాటర్ చేసిన మొత్తం పరుగులు 38. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో డబుల్ సెంచరీ, సెంచరీలు సాధించి మంచి ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్‌ను కాదని అనుభవానికే పెద్ద పీట వేసింది మేనేజ్‌మెంట్. సీనియర్ అయిన రాహుల్ వైపే మొగ్గు చూపింది. అయితే, గత కొంతకాలంగా నిలకడలేమి ఫామ్‌తో సతమతమవుతున్న ఈ కర్ణాటక బ్యాటర్ తన వైఫల్యం కొనసాగించాడు. దీంతో అతడిని జట్టు నుంచి తప్పించాలంటూ డిమాండ్లు వెల్లువెత్తాయి. వైస్ కెప్టెన్ ట్యాగ్ తీసేసి ఇకనైనా రాహుల్‌ను పక్కనపెట్టి.. గిల్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. రాహుల్ పట్ల ఉన్న ప్రేమ(ఫేవరెటిజం) కారణంగానే ప్రతిభ ఉన్న ఆటగాళ్లను తొక్కేస్తుందంటూ బీసీసీఐని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ టెస్టు తర్వాత మిగిలిన రెండు మ్యాచ్‌లకు భారత జట్టు ఇదేనంటూ బీసీసీఐ ఆదివారం ప్రకటించింది. జయదేవ్ ఉనాద్కట్ చేరిక మినహా తొలి రెండు టెస్టులకు ఉన్న జట్టునే యథాతథంగా కొనసాగించిన బోర్డు.. కేఎల్ రాహుల్‌కు ఉన్న వైస్ కెప్టెన్ హెూదాను మాత్రం తొలగించడం గమనార్హం. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా తొలగించడం.. శుబ్‌మన్ గిల్‌కు తుదిజట్టులో చోటిస్తున్నామని చెప్పడానికి సూచిక అని పేర్కొన్నాడు. ఈ మేరకు ఇండియా టుడేతో మాట్లాడిన భజ్జీ.. “ఇప్పటిదాకా అతడు వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే, బోర్డు తాజాగా ప్రకటించిన జట్టులో ఆ ట్యాగ్ తొలగించారు. తదుపరి టెస్టుల్లో రాహుల్‌కు బదులు శుబ్‌మన్ గిల్‌ను ఆడిస్తామని చెప్పేందుకే ఇలా చేయడానికి కారణం అని నేను భావిస్తున్నా. వన్డే, టీ20లలో గిల్ భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. సూపర్‌హీరోగా ఎదిగాడు. కాబట్టి తనకు తప్పక అవకాశం ఇస్తారనుకుంటున్నా. ఇక రాహుల్ విషయానికొస్తే.. అతడు అవుటైన తీరు గమనిస్తే బ్యాటింగ్‌లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తను కీలక ఆటగాడు. కాబట్టి కచ్చితంగా స్కోరు చేయాల్సి ఉంటుంది. కానీ ఇలా ప్రతిసారి విఫలమైతే కష్టం. తను వరల్డ్‌క్లాస్ క్రికెటర్ అనడంలో సందేహం లేదు. అయితే, ప్రస్తుతం ఫామ్‌లేమితో ఇబ్బందులు పడుతున్నాడు. కొన్నాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడితే పూర్వవైభవం పొందే అవకాశం ఉంది” అని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు. ఇక టీమిండియా ఈ సిరీస్‌లో ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో మిగిలిన రెండు టెస్టులకు భారత జట్టు రోహిత్ శర్మ (కెప్టెన్), కేఎల్ రాహుల్, శుబ్‌మన్ గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లి, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, మమ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనాద్కట్.

## కీలక పోరుకు సిద్ధమైన భారత్



మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ కీలక పోరుకు సిద్ధమైంది. సోమవారం తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భాగంగా ఐర్లాండ్‌తో టీమ్‌ఇండియా తలపడుతుంది. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో భారత్(4) రెండో స్థానంలో కొనసాగుతుంటే..ఐర్లాండ్(0) ఆఖర్లో ఉంది. అయితే సెమీఫైనల్స్‌కు ఎలాంటి అవరోధాలు లేకుండా అర్హత సాధించాలంటే టీమిండియా..ఐర్లాండ్‌పై తప్పక గెలువాలి. ఇప్పటికే గ్రూపు-2 నుంచి ఇంగ్లండ్(6) ఇప్పటికే సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది.. అయితే మరో స్థానం కోసం పోటీ ఏర్పడింది. ఇవాళ జరగనున్న మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై భారత్ గెలిస్తే మన ఖాతాలో ఆరు పాయింట్లు చేరుతాయి. అప్పుడు టీమిండియా నేరుగా సెమీస్‌లో అడుగుపెడుతుంది. మిగిలిన మ్యాచ్‌లో ఇంగ్లండ్, పాకిస్థాన్‌తో తలపడుతుంది. వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన పోరులో పాక్ ఓడిపోవడం ఒక రకంగా మనకు కలిసొచ్చింది. ఒకవేళ ఆఖరి పోరులో ఇంగ్లండ్‌పై పాక్ గెలిస్తే నాలుగు పాయింట్లకే పరిమితమవుతుంది. అప్పుడు భారత్‌కు బెర్తు ఖాయమైనట్లే. ఈ నేపథ్యంలో ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకంగా తీసుకున్న భారత్ అందుకు తగ్గట్లు సిద్ధమైంది.

## ఆసీస్‌కు మరో ఎదురుదెబ్బ




బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఇప్పటికే వరుసగా రెండు టెస్టులు ఓడి షాక్‌లో ఉన్న ఆసీస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ సోమవారం ఉన్నపళంగా స్వదేశానికి బయలుదేరాడు. ఫ్యామిలీకి సంబంధించిన వ్యక్తిగత వ్యవహారం కారణంగానే కమిన్స్ సిడ్నీకి బయలుదేరినట్లు తెలిసింది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా సోమవారం ఉదయం ట్విటర్‌లో పేర్కొంది. అయితే మూడో టెస్టు మొదలయ్యేలోగా కమిన్స్ తిరిగి వస్తాడని ఆసీస్ క్రికెట్ తెలిపింది. రెండో టెస్టు రెండున్నర రోజుల్లోనే ముగియడంతో కమిన్స్ తన పర్సనల్ వ్యవహారమై స్వదేశానికి వెళ్లి రావాలని నిశ్చయించుకున్నాడు. ఒకవేళ రెండో టెస్టు ఐదు రోజులు జరిగినప్పటికి ఆ తర్వాత అయిన కమిన్స్ వెళ్లేవాడే. అయితే మూడో టెస్టుకు మాత్రం దూరమయ్యేవాడు. ఇప్పుడు ఆ అవసరం కూడా లేకుండా పోయింది. ఒకవేళ కమిన్స్ రాలేని పరిస్థితి ఉంటే అప్పుడు జట్టును వైస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నడిపించే అవకాశం ఉంది. అయితే మూడో టెస్టు మార్చి 1నుంచి ఇండోర్ వేదికగా జరగనుంది. మ్యాచ్‌కు దాదాపు పది రోజులు సమయం ఉండడంతో కమిన్స్ తిరిగివచ్చి జట్టుతో కలిసే అవకాశం ఉంది. ఇక కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టుకు భారత గడ్డపై ఏదీ కలిసి రావడం లేదు. తొలి రెండు టెస్టుల్లో స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఘోరంగా విఫలమైన ఆస్ట్రేలియా రెండున్నర రోజుల్లోనే తమ ఆటను ముగించింది. అంతేకాదు టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకున్నట్లు కనిపించిన ఆస్ట్రేలియాకు పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ఒకవేళ? టీమిండియాతో సిరీస్‌లో ఆసీస్ గనుక క్లీన్‌స్వీప్ అయితే ఆ జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడకపోవచ్చు. ఆసీస్ స్థానంలో ఇంగ్లండ్, శ్రీలంక, సౌతాఫ్రికాలలో ఏదో ఒక జట్టుకు అవకాశం ఉంది. డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడాలనుకుంటే మాత్రం ఆసీస్ తన తర్వాతి రెండు టెస్టులను కనీసం డ్రా అయినా చేసుకోవాల్సిందే.




## త్రివిక్రమ్-మహేశ్ కాంబో సినిమా

### పూజా, శ్రీలీలలకు తోడు భూమి పడ్నేకర్



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదట ఏప్రిల్ 2023 లో సినిమాను విడుదల చేయాలని భావించారు. కానీ షూటింగ్ ఆలస్యం అవ్వడం వల్ల ఏప్రిల్ లో విడుదల చేయలేక పోతున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. కొత్త విడుదల తేదీ విషయంలో చర్చ జరుగుతోంది.ఇదే సమయంలో సినిమాలోని నటీ నటుల విషయంలో కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా పూజా హెగ్డే నటిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. ఆ తర్వాత శ్రీ లీలా కూడా మరో హీరోయిన్ గా ఈ సినిమాలో నటించబోతున్నట్లుగా నిర్మాత స్వయంగా పేర్కొన్నాడు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ హాట్ బ్యూటీ భూమి పడ్నేకర్ ను కీలక పాత్రలో చూపించబోతున్నారని తెలుస్తోంది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఆ కీలక పాత్ర ను భూమి పడ్నేకర్ తో చేయించడం ద్వారా హిందీ ప్రేక్షకుల్లో కూడా సినిమాపై ఆసక్తి పెంచాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. లేడీ కానిస్టేబుల్ పాత్రకు గాను భూమి పడ్నేకర్ ను సంప్రదించారని.. ఆమె ఓకే చెప్పిందని కూడా ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుండి ఈ విషయమై ఎలాంటి స్పష్టత రాలేదు. హీరోయిన్ గా ఇద్దరు ముద్దుగుమ్మలు నటిస్తూ ఉండగా మరో హీరోయిన్ భూమి పడ్నేకర్ ను కూడా ఎంపిక చేయబోతున్నారనే వార్తలు మహేష్ బాబు ఫ్యాన్స్ లో ఆసక్తి ని రేకెత్తిస్తున్నాయి.

# ఒకే ఫ్రేములో సంజయ్ లీలా బన్సాలీ, రాజమౌళి

### ముంబైలో నెట్‌ఫ్లిక్స్ వేడుకల్లో ఇద్దరూ సందడి



ఇండియన్స్ సినిమాను ఎంతగా అభిమానిస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పలు భాషల్లో ప్రతి సంవత్సరం వేలాది సినిమాలు రూపొందుతూనే ఉన్నాయి. ఎన్నో గొప్ప సినిమాలను ఇండియన్ ప్రేక్షకులకు అందించిన దర్శకులను ప్రేక్షకులు ఎప్పటికి మర్చిపోరు. ఇండియన్ సినీ చరిత్ర ఎప్పటికి గుర్తుంచుకునే దర్శకులు ఇద్దరు ఉన్నారు. ఆ ఇద్దరు టాలీవుడ్ జక్కన్న రాజమౌళి కాగా.. బాలీవుడ్ లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించిన సంజయ్ లీలా బన్సాలీ. వీరిద్దరూ కూడా ఇండియన్ సినిమా బతికి ఉన్నంత కాలం నిలిచి పోతారు అనడంలో సందేహం లేదు. బాహుబలి మరియు ఆర్ఆర్ఆర్ సినిమాలతో ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లిన ఘనత రాజమౌళి కి దక్కింది. ఇక పద్మావత్.. రామ్ లీలా.. బాజీరావ్ మస్తానీ.. గంగూ భాయ్ వంటి విభిన్నమైన చారిత్రాత్మక సినిమాలను ప్రేక్షకులకు అందించి భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రపంచానికి చాటిన దర్శకుడు సంజయ్ లీలా బన్సాలీ. వీరిద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పేనక్కర్లేదు. తాజాగా ముంబై లో నెట్ ప్లిక్స్ ఇండియా వారు నిర్వహించిన భారీ ఈవెంట్ లో ఎంతో మంది బాలీవుడ్ ప్రముఖులు మరియు సౌత్ ఇండియన్ స్టార్స్ పాల్గొన్నారు.ఆ సందర్భంగా వీరిద్దరూ ఇలా కలిసి సందడి చేశారు. ఈ ఇద్దరు దర్శకులను ఇలా చూస్తూ ఉంటే ఇండియన్ సినిమా ప్రేమికులకు కన్నుల పండుగ అనడంలో సందేహం లేదు.

# మరోమారు వారసుడు కాంబో రిపీట్

### విజయ్‌తో వంశీ సినిమాకు దిల్‌రాజు ఓకే



మరోసారి 'వారసుడు' కాంబినేషన్ సెట్ అవుతోందా? దలపతి విజయ్- వంశీ పైడిపల్లి-దిల్ రాజు భారీ బడ్జెట్ చిత్రానికి రెడీ అవుతున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవలే ఈ ముగ్గురి కాంబినేషన్ లో తెరకెక్కిన 'వారసుడు' లో భారీ అంచనాల మధ్య తెలుగు -తమిళ్ లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. తెలుగులో ఆశించిన ఫలితాలు సాధించనప్పటికీ తమిళ్ లో మాత్రం భారీ విజయం సాధించింది. విజయ్ ఇమేజ్ తో అక్కడ బాక్సాఫీస్ వసూళ్లతో షేక్ అయింది. దిల్ రాజు పంట పండింది. ఇక్కడ నష్టాలొచ్చినా అక్కడ సక్సెస్ తో బ్యాలెన్స్ అయింది. ఈ నేపథ్యంలో ఈ త్రయం మరోసారి భారీ బ్జడెట్ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్టోరీ లాక్ అయిందిట. ఇటీవలే వంశీ..దిల్ రాజు..విజయ్ ని కలిసి స్టోరీ వినిపించడం..నచ్చడంతో ఆయన ఒకే చెప్పడం జరిగిపోయాయట.ప్రస్తుతం వంశీ పైడిపల్లి ఆ స్టోరీ పైనే వర్క్ చేస్తున్నట్లు తెలిసింది. వీలైనంత త్వరగానే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించాలని విజయ్ కూడా భావిస్తున్నాడుట. ప్రస్తుతం విజయ్ ..లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'లియో'లో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే వంశీ సినిమానే సెట్స్ పైకి తీసుకెళ్లాలను కుంటున్నారుట. 'వారసుడు'కి తెలుగులో డివైడ్ టాక్ వచ్చింది. కంటెంట్ పరంగా రొటీన్ గా అనిపించడంతో ఇక్కడి ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయలేకపోయారు. ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా పక్కా ప్లాన్ తో ఈ త్రయం ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా మార్కెట్ కూడా భారీగా పెరగడంతో విజయ్ మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్దగా గ్యాప్ తీసుకోకుండా రెండవ సినిమాని వెంటనే తెలుగులో తెరకెక్కించాలన్నది ఆయన ఎ÷-లాన్ గా కనిపిస్తుంది. ఇక వంశీకి తమిళ్ లో రెండవ మూడవ సినిమా ఇది. ఇంతకు ముందు 'ఊపరి' చిత్రాన్ని రెండు భాషల్లోనే తెరకెక్కించి సక్సెస్ చేసారు. ఆ నమ్మకంతోనే విజయ్ డెబ్యూ అవకాశం కల్పించారు. 'బృందావనం'.. 'ఎవడు'..'మహర్షి' లాంటి సక్సెస్ లు వంశీ క్రియేటివిటీని చాటిన సంగతి తెలిసిందే.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in